నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ
శుక్రవారం
13.జూన్.2025

# డ్రైన్ కాలువలు,సిసి రోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేయండి :కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు,జూన్ 12,(నవభూమి)::**నెల్లూరునగరవ్యాప్తంగా అవసరమైన అన్ని ప్రాంతాలలో డ్రైను కాలువలు,సీసీ రోడ్ల నిర్మాణాలకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో కమిషనర్ గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికంగా సిసి రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణ ఆవశ్యకతను ప్రజలు కమిషనర్ కు ప్రత్యక్షంగా విన్నవించారు. స్పందించిన కమిషనర్ వెంటనే ఇంజనీరింగ్ సివిల్ వర్క్స్ నిర్మాణాలకు అవసరమైన అన్ని ప్రణాళికలను అధికారులు అందరూ సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలని ఆదేశించారు.స్థానిక 26వ డివిజన్ డ్రైవర్స్ కాలనీ ప్రాంతంలో కమిషనర్ పర్యటించి డ్రైను కాలువల పూడికతీత,సిల్ట్ ఎత్తివేత పనులను పర్యవేక్షించారు.బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించి ప్రజలంతా సహకరించాలని సూచించారు.స్థానిక వనంతోపు ప్రాంతంలో జరుగుతున్న డీసిల్టేషన్ పనులను కమిషనర్ తనిఖీ చేసి సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు.నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా పొందిన అనుమతుల మేరకే భవన నిర్మాణాలను చేపట్టేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం వి.ఆర్ విద్యా సంస్థల ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. నిర్మాణ అభివృద్ధి పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్,టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన పల్లెల్లో తెదేపా సంబరాలు

### విజయవంతమైన ఏడాది కూటమి పాలన హర్షం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర కిట్ల పంపిణీ





**ఎటపాక-నవభూమి :**కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఎటపాక మండలంలోని మేడువాయి , చెన్నంపేట గిరిజన గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి ముచ్చ శ్రీనివాస్ నేతృత్వంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రూ.2279/-ల విలువ చేసే విద్యా కిట్లను ఉచితంగా ముచ్చ శ్రీనివాస్ , సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , మాజీ జడ్పిటిసి గోడేటి రవికుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు అనుగోజు మురళి , పసుపులేటి రాంబాబు , ముచ్చ రాము , కళ్యాణం రామకృష్ణ , గోసుల వీర్రాజు , పెద్దినేని వెంకటేశ్వరరావు , దేగల శ్రీరామ్మూర్తి , దాడి ప్రవీణ్ , సోయం సుకోరాం , సజ్జ ధారా బాబు , దేగల నరసింహారావు , ఊకే ముత్తయ్య , సజ్జ శంకర్ , పసుపులేటి రాధాకృష్ణ , పసుపులేటి వెంకటేష్ , కళ్యాణం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు అంగన్వాడి కేంద్రం 114లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

### కార్పొరేట్ స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలు: టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఇప్పిలి



**దెందులూరు జూన్ 12 నవభూమి :**టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు తీసుకుందని దీనిలో భాగంగా అంగన్వాడి చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూనే శుభ్రతతో నాణ్యమైన మంచి పౌష్టికాహారం అందిస్తుందని దెందులూరు మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్ అన్నారు. గురువారం నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు లోని అంగనవాడి సెంటర్ కోడ్ నెంబర్ 114లో దెందులూరు సెక్టర్ సూపర్వైజర్ జే చిట్టమ్మ ఆధ్వర్యంలో అంగనవాడి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులతో కలిసి అక్షరాభ్యాసం ప్రారంభ కార్యక్రమాన్ని దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ టిడిపి నేత ఇప్పిలి వెంకటేశ్వరరావు అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎం విజయలక్ష్మి, టీచర్లు సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## దెందులూరు హైస్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభం

**దెందులూరు జూన్ 12 నవభూమి :**ఈరోజు శ్రీ డొక్కా సీతమ్మ గారి మధ్యాహ్న పథకం ప్రారంభోత్సవ సందర్భంగా దెందులూరు మండలం దెందులూరు శ్రీమతి గారపాటి హేమవతి దేవి ఉన్న పాఠశాల నందు, సోనమసూరి రైస్ అన్నాన్ని వడించి, పప్పు టమాట కూరతో అలాగే గుడ్డితో ఆహారాన్ని విద్యార్థులకు అందించడం జరిగింది, విద్యార్థులు భోజనాన్ని, గ్రామ పెద్దలు నాయకులు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేశారు సంతృప్తికరంగా ఉందని విద్యార్థులని విద్యార్థులు తిన్నారు, దెందులూరు టీడీపీ నాయకులు.శ్రీ గారపాటి కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచి తోట ఏసమ్మ అలాగే విద్యా కమిటీ చైర్మన్ బొత్స కనక కిషోర్ అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్ల పట్ల విజయ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అలాగే పాఠశాలలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రంథ పాలకులు గుళ్ళపూడి వెంకటేశ్వరరావు, వెంకటస్వామి.అందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు

◆ గన్నవరంలో జరిగిన సుపరిపాలనకు ఏడాది కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ◆ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల పెట్టుబడులు, 7లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చారు ◆ ఇంకా నాలుగేళ్ల టైం ఉంది.. మరింత అభివృద్ధి చూస్తారు





**అనంత పురం జూన్ 12 నవభూమి :**గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి కోలుకుని ఈ ఏడాది కాలంలో అభివృద్ధి వైపుకు అడుగులు పడ్డాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తైన సందర్భంగా గన్నవరంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన "సుపరిపాలనకు ఏడాది" కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసినప్పటికీ ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు పెంచి ఆ వ్యవస్థను మరింత బలోపేతం చేశారన్నారు. ఇవాళ తల్లికి వందనం కింద 8,745 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాలో జమ చేశారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వెళ్తున్నారన్నారు. ఏడాది కాలంలోనే 7 లక్షల కోట్ల పెట్టుబడులు, 7 లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చారన్నారు. ఇదంతా మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. వచ్చే నాలుగేళ్లలో కచ్చితంగా 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదని.. కానీ ఈ ఏడాది కాలంలో ఎంతో పురోగతి కనిపించిందన్నారు. 2027లో పోలవరం పూర్తిచేసి నీరు అందిస్తానన్నారు. హంద్రీనీవా కాలువను 4500 కోట్లతో వెడల్పు చేసి హిందూపురం, కుప్పం వంటి ప్రాంతాలకు కూడా తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఐదేళ్ల వినాశనం నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని... ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. మరింత అభివృద్ధి చూస్తారన్నారు. మాలాంటి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రోత్సహిస్తున్నారని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

### తన్మయి హత్యకు నిరసనగా..

# కదం తొక్కిన గిరిజనులు

◆ అనంతలో వైసీపీ ఎస్టీ సెల్, గిరిజన నేతల ర్యాలీ ◆ తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి





**అనంతపురం, జూన్ 12 నవభూమి :**గిరిజనులు కదం తొక్కారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదంటూ నినదించారు. గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు నిరసనగా వెల్లువలా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు రామగిరి మండలంలో అత్యాచారానికి గురైన దళిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గిరిజన సంఘాల నేతలు, దళిత, గిరిజనులు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హాజరై ర్యాలీగా కదిలారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించి అక్కడ కాసేపు బైఠాయించారు. అనంతరం తన్మయి తండ్రి లక్ష్మీపతితో కలిసి ఆర్డీఓ మలోలకు వినతిపత్రం అందజేశారు. ఘటన జరిగిన తీరు, పోలీసుల నిర్లక్ష్యాన్ని వివరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం రామకృష్ణకాలనీలో నివాసముంటున్న తన్మయి కుటుంబ సభ్యులను కుంభా రవిబాబు, అనంత వెంకటరామిరెడ్డి, నాయకులు పరామర్శించారు. అధైర్య పడొద్దని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హోంమంత్రి నిస్సహాయంగా మాట్లాడతారా? : అనంత రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అత్యాచారాలు..హత్యలు జరుగుతుంటే నా వద్ద లాఠీ లేదు.. తుపాకీ లేదంటూ హోంమంత్రి మాట్లాడుతున్న తీరు ఆక్షేపణీయమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలను విమర్శించడానికే ఆమెకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. తన్మయి హత్య ఘటనలో సీఐని సస్పెండ్ చేసినంత మాత్రాన తమ పోరాటం ఆగదన్నారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ వాళ్లు చెప్పిందే వేదంగా పోలీస్, రెవెన్యూ వ్యవస్థలు పని చేస్తున్నాయని మండిపడ్డారు. ఏడాది వ్యవధిలో 188 మంది మహిళలపై అత్యాచారాలు, 15 మంది మహిళల హత్యలు జరిగాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన విద్యార్థిని హత్య, దళిత అమ్మాయిపై అత్యాచారం ఘటనలు అమానుష చర్యగా అభివర్ణించారు. తన్మయి అదృశ్యం తర్వాత అనుమానితుల పేర్లు చెప్పినా సరైన దర్యాప్తు జరగలేదన్నారు. ఇది ముమ్మాటికీ సర్కారీ హత్యేనని అన్నారు. పోస్టుమార్టం కూడా సరిగా చేయలేదని, రీపోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. రామగిరి మండలంలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఈ ఘటన జరిగిన గ్రామం తెలుగుదేశం పార్టీకి పట్టున్న ప్రాంతమన్నారు. అందుకే ఎవరూ నోరు తెరవలేని పరిస్థితి ఉందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు కలిసి బాధిత బాలికతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అడ్డుకుంటున్నారన్నారు.కలెక్టర్‌కు తీరిక లేదా? : సాకే చంద్రశేఖర్ అనంతపురం కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే రామకృష్ణకాలనీ ఉందని, అక్కడే తన్మయి కుటుంబం నివాసం ఉంటోందని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధికారిగా బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కలెక్టర్‌కు తీరిక లేదా? అని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులుంటే చిన్నచూపా? అని అన్నారు. తన్మయి హత్య పోలీసుల నిర్లక్ష్యం కారణంగా జరిగిందని, కేవలం సీఐని సస్పెండ్ చేస్తే సరిపోదన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వైసీపీ హయాంలో ఇలాంటి ఘటనలు జరిగితే బాధితు కుటుంబాలకు తక్షణ సాయం అందేదని గుర్తు చేశారు. యువగళం పాదయాత్రలో గిరిజన, దళితులకు న్యాయం చేస్తామని నారా లోకేష్ హామీలు ఇచ్చారని, కానీ కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిగా అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. గతంలో 30 వేల మంది మహిళల ఆచూకీ కన్పించకుండాపోయిందని మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడికి వెళ్లాడని ప్రశ్నించారు. ప్రభుత్వం తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని, లేనిపక్షంలో దళిత, గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## గాలయగూడెంలో ఏడాది పాలనపై కేక్‌కట్ చేసిన కూటమి నాయకులు



**దెందులూరు జూన్ 12 నవభూమి :**తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ అన్నారు. గురువారం దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలో సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు. టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వర కొండా, బీసీ నాయకులు వీరంకి రామకృష్ణ, టిడిపి నేతలు దోరేపల్లి రమేష్, పూజారి రాజశేఖర్, పూజారి రామచంద్రరావు ఠాగూర్, ఏనుగు రామకృష్ణ, పూజారి సీతారాం,టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళా మణులకు కానుకగా నేటి నుంచి తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుడుతున్నాం. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వనున్నారు. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుంది. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్టియర్లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం ఇవ్వనున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన మా కూటమి ప్రభుత్వం, తల్లికి వందనం అమలుతో ముఖ్యమైన మరో హామీ నెరవేర్చింది. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంవత్సర పాలనపై ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు

## అంగన్వాడి కేంద్రాలను గ్రామస్తులందరూ సక్రమంగా వినియోగించుకోండి


### చల్ల చింతలపూడి మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ




**దెందులూరు జూన్ 12 నవభూమి :**చల్ల చింతలపూడి గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చల్లచింతలపూడి గ్రామం మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, తెలుగుదేశం పార్టీ దెందులూరు మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ అన్నారు. గురువారం దెందులూరు మండలం చల్ల చింతలపూడిలోని యాదవుల పేట అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో యాదవుల పేటలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ చవల భారతి అంగన్వాడి టీచర్లు సిబ్బంది ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మోహన్ రావు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యం

◆ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంత పురం జూన్ 12 నవబ్యూరో :**ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలతో కలసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గురువారం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుంచి కూటమి ప్రభుత్వం బయట పడి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో రూ 3000 లు ఉన్న పింఛన్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ 4000లకు పెంచి ప్రతి నెల సూర్యుడు అస్తమించేలోగా పేదలకు అందజేస్తోందని తెలిపారు.మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేస్తోందని అన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా 16,346 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని పేర్కొన్నారు . ఈరోజు తల్లికి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో రూ 15 వేలు జమ చేసినట్లు తెలిపారు. ఈ నెల 21 న అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో రూ.7వేలు ప్రభుత్వం జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్లు లాగా అమలు చేస్తోందని అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను , ఆంధ్రప్రదేశ్ ప్రగతికి అన్ని విధాలుగా అండగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజినేయులు, రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారాయణ , విజయకుమార్ ,శ్రీరామ్ రెడ్డి, శ్రీరామ్ నాయక్ , బొమ్మయ్య , బెస్త చలపతి,టీడీపీ యువ నాయకుడు అంబులెన్స్ రమేష్, బిజెపి నాయకులు లాయర్ హరికృష్ణ , పుట్టపర్తి బిజెపి నగర అధ్యక్షుడు రామాంజినేయులు , సూర్యనారాయణ ,టీడీపీ మహిళా నాయకురాలు భాగ్య, మాధవి,రాధ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శుక్రవారం
13,జూన్,2025

# నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ



**బాపట్ల -నవభూమి :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన నేటి వరకు ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చలేదని యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గడ్డ చెంచయ్య పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలు ఇంత వరకు ఏ ఒక్క కార్యక్రమం పూర్తిగా నిర్వహించనందున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు మెరుగ నాగార్జున సూచనల మేరకు నేడు ఉదయం 10 గంటలకు బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రథం బజార్ వద్ద నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కూ వినతి పత్రం అందజేయడం జరుగుతుందని చెంచయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఆరు నియోజకవర్గాల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మల్లెల పవన్ కుమార్, బోలిమేర అనిల్ కుమార్, కటికల యెహోషువ ఎల్లావుల సోహిత్, ఏడుకొండల రెడ్డి, ఎల్లావుల సురేష్ రాధవ్, నక్క వీరారెడ్డి, దొంతిబోయిన జయ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పినపల్లి హైస్కూల్లో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి



**ఏటపాక నవభూమి :**ఎటపాక మండలం గుండాల కాలనీలోని పినపల్లి హైస్కూల్లో 2025 - 2026 నూతన విద్యా సంవత్సరం గాను జూన్ 12వ తేదీన పిల్లలకు స్కూల్ రీ ఓపెనింగ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా పుస్తకాలను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్ గుండి సీతా లక్ష్మి మరియు ధనిశెట్టి సత్యనారాయణ ( ఎస్ఎంసీ చైర్మన్) చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ బాగా చదువుకొని ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా జీవితంలో ఎంత ఎదిగినా తల్లి, తండ్రి, గురువు, దైవం ఈ నలుగురిని మర్చిపోకూడదని ఈ సందర్భంగా వారికి తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని కూడా ప్రతిరోజు స్కూల్లో నిర్వహించే గేమ్స్ పిరియడ్ ను ఉపయోగించుకోవాలని తద్వారా శరీరక ఫిట్నెస్ మరియు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ ధనిశెట్టి సత్యనారాయణ, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీలక్ష్మి ఎస్ఎంసి సభ్యులు మరియు స్కూల్ స్టాప్ విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సుపరిపాలన మొదలై ఏడాదైన సందర్భంగా పాదయాత్ర






**దెందులూరు జూన్ 12 నవభూమి :**రాష్ట్రంలో సుపరిపాలన మొదలై ఏడాదైనా సందర్భంగా భీమడోలు గ్రామంలో నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు . ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే డిసిసిబి ఏలూరు జిల్లా చైర్మన్ గన్ని వీరాంజనేయులు సపరిపాలపై పాదయాత్ర నిర్వహించారు.రాష్ట్రంలో సుపరిపాలన మొదలై - పీడ వీరగడై ఏడాది పూర్తయ్యిన సందర్భంగా సంక్రాంతి - దీపావళి పండుగ నిర్వహణకు జనసేన పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం భీమడోలు మండలం భీమడోలు గ్రామంలో జనసేన, కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వంటి సంబరాల్లో ఉంగుటూరు శ్రీ పత్సమట్ల ధర్మరాజు, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.ఈ సంబరాల్లో భాగంగా గ్రామంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి, పోటిల్లో విజేతలుగా నిలిచినా వారికీ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఈ ఏడాది కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో, గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్ల నేతృత్వంలో గ్రామా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని అన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పరిశీలించి స్వయంగా విద్యార్థులకు సన్న బియ్యంతో వంట చేసిన భోజనాన్ని వడ్డించి విద్యార్థులతో కలిసి గన్ని వీరాంజనేయులు ధర్మరాజు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు భీమడోలు ఎంపీడీవో, తాసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, మరియు ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ మండల నియోజకవర్గస్థాయి అధికారులు, మండలం లోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి ముఖ్య నాయకులు, మండలాల అధ్యక్షులు, గ్రామాలు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, వీర మహిళలు తెలుగు మహిళలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ చేసిన ఐటిడిఎ చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్






**చింతూరు నవభూమి :**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరు నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు బ్యాగ్,నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, బూట్లు, సాక్స్, బెల్ట్ యూనిఫామ్, డిక్షనరీ తో కూడిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఐటిడిఎ చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ పాల్గొని విద్యార్థులతో ముచ్చటించి ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వర్లు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆకుల వరప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందేశ్వర రావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలకార్మికుల చేత పనులు చేయిస్తే.. చట్టపరమైన చర్యలు తప్పవు

### జిల్లా రెవెన్యూ అధికారి జె ఉదయభాస్కర్‌రావు




**నెల్లూరు,జూన్ 12,(నవభూమి)::**బడిఈడు చిన్నారులందరిని బడికి పంపించి వారి బంగారు భవిష్యత్‌కు బాటాలు వేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె ఉదయభాస్కర్‌రావు అన్నారు. ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం నగరంలోని గాంధీబొమ్మ నుంచి విఆర్‌సి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా బడిఈడు పిల్లలు బడికి.... పెద్దలందూ పనికి,నేటి బాలలే రేపటి పౌరులు వంటి నినాదాలతో నగరంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరికి క్రమంతప్పకుండా బడికి పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలకార్మికులుగా వారిచేత పనులు చేయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ కూడా ఆలోచించి బాలలకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్మికశాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్నందున బాలబాలికలందరినీ బడికి పంపించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. తల్లిదండ్రులందరూ తమ బిడ్డలను పనులకు కాకుండా బడులకు పంపించాలని కోరారు. మెరుగైన సమాజం కోసం బడిఈడూ పిల్లలందరూ విద్యనభ్యసించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికశాఖ ఎడి గౌస్‌బాషా, ఐసిడిఎస్ పిడి అనూరాధ,సిడిపివో అరుణ, బాలల సంరక్షణ అధికారులు సురేష్, సమత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు,స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కృషి

◆ మెప్మా పిడి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం జూన్12 నవభూమి :**మహిళా సంక్షేమాభివృద్ధికి పాటుపడాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మేప్మా అధికారులకు సూచించారు. పుట్టపర్తి లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఎదురుగా పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలోని పీడీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని వీటిని ప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత మహిళా సంఘాలపై ఉందన్నారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు రామాంజనేయులు రామారావు లక్ష్మీపతి గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ లాయర్ హరికృష్ణ సూర్యనారాయణ రామాంజనేయులు అబ్దుల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించారు. ఐసిడిఎస్ కార్యాలానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డికి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పిడి శ్రీదేవి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో చాలా చోట్ల అంగన్వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ కరువైందని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా గర్భిణీ మహిళకు, బాల బాలికలకు అందజేయాలని ఎమ్మెల్యే ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అంగన్వాడి కేంద్రాలు అవసరమో తనకు వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న చర్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి ఎన్నో కోట్లు ఖర్చు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత మహిళా శిశు సంక్షేమ అధికారులపై ఉందని గుర్తు చేశారు. అంగన్వాడి కేంద్రాలను అధికారులు అప్పుడప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు.పుట్టపర్తి ఖజానా కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి లోని జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి సందర్శించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ అవుతున్న భూములకు రావాల్సిన ప్రభుత్వ నిధులు పుట్టపర్తి జిల్లా ఖజానా కార్యాలయంలో సుమారు ఐదు కోట్లకు పైగా నిధులు నిలిచిపోయాయని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఖజానా అధికారులకు సూచించారు. గత కొన్ని ఏళ్లుగా పుట్టపర్తి మున్సిపాలిటీకి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి రావాల్సిన ప్రభుత్వ ఆదాయ పీజు జిల్లా ఖజానా కార్యాలయంలో పెండింగ్ లో ఉందని ఆ నిధులను పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి మళ్లించాలని కోరారు. మరో ఐదు మాసాల్లో పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ శతజయంతి వేడుకలు రానున్నాయని గుర్తు చేశారు. పుట్టపర్తిలో రోడ్లు త్రాగునీరు వీధిలైట్లు నగర పరిశుభ్రత పట్టణసుంద్రీకరణ పనుల కోసం నిధులు అవసరమని వెంటనే బుక్క పట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి జమ అయిన ప్రభుత్వ నిదులు సకాలంలో పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి విడుదల చేయాలని ఎమ్మెల్యే జిల్లా ట్రెజరీ అధికారికి ప్రత్యేకంగా కోరారు. జిల్లా ఖజానా కార్యాలయంలో ఉన్న రిజిస్ట్రేషన్ భూముల నుంచి కట్టించుకున్న ప్రభుత్వ ఆదాయ ఫీజును ఆరు నెలలకు సంబంధించిన నిధులను వెంటనే పుట్టపర్తి మున్సిపాలిటీకి విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన బకాయిలను దశలవారీగా అందజేస్తామని ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు.

## శ్రీ తిమ్మప్ప నామస్మరణతో మార్మోగిన తిమ్మప్ప కొండ

### ఘనంగా ముగిసిన ఏరువక పౌర్ణమి వేడుకలు







**కోసిగి.జూన్12(నవభూమి ) :**ఏరువాక పౌర్ణమి ( ఎద్దుల కరి) పండుగ సందర్భంగా కోసిగి తిమ్మప్ప కొండ తిమ్మప్ప నామస్మరణతో మారు మ్రోగింది.పూర్వీకుల ఆనవాయితీ ప్రకారం ఎద్దుల పండుగ అనంతరం కరి పండుగ రోజు కోసిగి ప్రజలు, యువకులు, కొత్తగా పెళ్లయిన జంటలు కోసిగి కొండను ఎక్కిప్రకృతి అందాలు తిలకించి కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి ని దర్శించుకొని దేవున్ని ఆశీస్సులు పొందుతారు.కొండపైన వంటకాలు చేసుకొని కుటుంబ సమేతంగా ఎంజాయ్ చేస్తారు.ఇందులోభాగంగా గురువారం నాడు కరి పండుగ కావడం తో పెద్ద ఎత్తున కోసిగి ప్రజలు, యువతి, యువకులు, కొత్తగా పెళ్లయిన నూతన వదువరులు భారీగా కొండ ఎక్కడం జరిగింది.దీంతో కొండ ప్రాంతమంతా జనసందోహం తో కిక్కిరిసిపోయింది. ఎక్కడ చూసినా జనమే ,కొండపై వెలసిన తిమ్మప్పస్వామి దర్శించు కోవడానికి పోటీపడ్డారు. అలాగే తిమ్మప్ప గుండు, పై కూర్చుని దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుంగభద్ర నదిని చూసి యువత కేరింతలు కొట్టారు.అలాగే చప్పట్లు గుండు పైన చాలా మంది మహిళలు గ్రామీణ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు.అలాగే గాలి పడ దగ్గర నిలబడి అందులో ఏమివేసినా అది తిరిగి మనవద్దకే వస్తూ ఉండడంతో యువతి యువకులు ఎంజాయ్ చేశారు.అనంతరం కొండ కిందకు దిగివస్తూ శ్రీ సత్యమ్మఅవ్వ ను దర్శించుకొని ప్రకృతి అందాల మధ్య జాలువారే జలపాతాలను (గొంది లో పారే జలపాతాలు) చూసి పరవశించి పోవడం జరిగింది. సంవత్సరం కు ఒక సారి వచ్చే ఈ పండుగను పిల్ల పాపలతో కొండను ఎక్కి ఆనంద పడుతుంటారు. కొండ పైన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ మంజునాథ్, ఆధ్వర్యంలో ఎస్ ఐ హనుమంత రెడ్డి, గట్టి బందోబస్తు నిర్వహించారు.

## సజ్జల గుడ్డంలో టిబి ముక్త్ భారత్



**కోసిగి.జూన్12 (నవభూమి) :**కోసిగి మండల పరిధి యందు సజ్జల గుడ్డము , జంపాపురం గ్రామం లలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం సందర్భంగా, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం గురువారం నాడు జరిగింది .ఈ కార్యక్రమంకుఆదోని క్షయ నిర్మూలన ఆరోగ్య పర్యవేక్షకులు స్వరూప , భాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకిరిటి, స్వరూప, భాస్కర్ ఆరోగ్య విస్తనాధికారులు ఎల్లప్ప ,శ్రీనివాసులు, ఆరోగ్య పర్యవేక్షకుడు రాముడు, ఎంఎల్ హెచ్ పి లు మో నిసా, నిర్మల, ఆరోగ్య కార్యకర్తలు రాధా, అమరమ్మ ఆశ కార్యకర్తలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ,చక్కర వ్యాధిగ్రస్తులకు, రక్తపోటు వ్యాధిగ్రస్తులకు అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు 80 మందికీ ఎక్స్రే తీయడం జరిగింది. రెండు రోజులలో రిజల్ట్ వస్తుంది. క్షయ వ్యాధి నయమవుతుంది. డాట్స్ పద్ధతిలో మందులు తీసుకుంటే క్షయ వ్యాధి పూర్తిగా నయం చేయవచ్చుని డాక్టర్ రాజ కిరీటి తెలిపినారు.

# పేదప్రజలకు అండ ఆర్‌డిటి సంస్థ

◆ ప్రభుత్వాలతో సమాంతరంగా ఆర్‌డిటి సేవలు ◆ మాజీ ఎంపీ తలారి రంగయ్య ◆ సంఘీభావం తెలిపిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్






**అనంతపురం జూన్ 12 నవభూమి బ్యూరో :**పేద ప్రజలకు ఆర్డిటి సంస్థ అండగా నిలిచిందని అనంతపురం ఉమ్మడి జిల్లాలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడంతోపాటు జిల్లాలోని 63 మండలాల్లో అనేక గ్రామాల్లో ఆర్ డి టి సంస్థ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అలాంటి సంస్థకు విదేశీ నిధులు ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఆర్డిటి సంస్థ కు ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆర్డిటి పరిరక్షణ కోసం గత 9 రోజుల నుంచి కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నారు. తొమ్మిదో రోజున కంబదూరు మండలం అండేపల్లి గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్రకు మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ సంఘీభావం తెలిపారు. తలారి రంగయ్యతో పాటు ఆర్డిటి లబ్ధిదారులు, ప్రజాసంఘాల నేతలు, కుల సంఘాల నేతలు, ఎన్జీవో సంఘం నేతలు , పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థకు వచ్చే విదేశీ నిధులకు అనుమతి ఇవ్వకుండా ఎఫ్ సి ఆర్ ఏ రద్దు చేయడంతో ఆర్డిటి సంస్థ చేపట్టే కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలసి ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్నారని ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేయాలంటే అది వారితోనే సాధ్యమవుతుందని అన్నారు. కరువు జిల్లాలో ప్రభుత్వాలతో సమాంతరంగా ఆర్డిటి సంస్థ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మానవసేవే మాధవసేవ కు ప్రతిరూపం ఆర్డిటి సంస్థ అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలోని కాకుండా కర్నూలు కడప చిత్తూర్ ,ప్రకాశం, నెల్లూరు మహబూబ్ నగర్, శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్ జిల్లాలతో పాటు తెలంగాణ ప్రాంతంలో కూడా ఆర్డిటి సంస్థ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. దేశంలో భూకంపాలు, సునామి, ఇతర పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆ ప్రాంతాలకు ఆర్డిటి సంస్థ వారు వెళ్లి ఆ ప్రాంతాలలో నిరాశ్రయులైన ప్రజలకు గృహాలు నిర్మించడంతోపాటు వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.విన్సెంట్ ఫెర్రర్ అనంతపురము జిల్లాలో కరువు , పేదరిక నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా కళ్యాణ్ దుర్గం రాయదుర్గం ప్రాంతాల్లో తొలుత ఆర్డిటి సంస్థ సేవా కార్యక్రమాలు మొదలుపెట్టి జిల్లాలోని 63 మండలాల్లో విస్తరించడం జరిగిందన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎంతో కృషి చేశారన్నారు. వారి ఆశయాలను విన్సెంట్ ఫెర్రర్ కుమారుడు మంచో ఫెర్రర్, అన్ని ఫెర్రర్, విశాల ఫెర్రర్లు ఆ బాధ్యతలను బుజస్కిందలపై వేసుకొని అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా సమయంలో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందజేసి వారి ప్రాణాలను కాపాడడంలో ఆర్డిటి సంస్థ చేసిన సేవలు అమోఘమన్నారు.మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ తొలుత జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం నియోజవర్గాల్లో పేదలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.అటువంటి ఆర్.డి.టి కి యఫ్.సి.ఆర్.ఎ ని రెన్యువల్ చేయనందువల్ల, సంస్థ ద్వారా విద్య, వైద్యం, మంచి నీటి పథకాల నిర్వహణ కష్టతరం అవుతుందని, దీని ద్వారా జిల్లా అభివృద్ధికి ఆటంకం అని తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వం జిల్లాలో ఆర్.డి.టి సంస్థ చేసిన సేవలు గుర్తుపెట్టుకుని,యఫ్.సి.ఆర్.ఎ రూల్స్ సడలించి ఆర్.డి.టి సంస్థను, కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఆంధ్రప్రదేశ్ నేతలు ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ మూడు కేంద్రాల్లో ఆస్పత్రులు ఏర్పాటుచేసి లక్షలాది మంది రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ,ఉమామహేశ్వర నాయుడుభారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పోటీ పడిన ఎమ్మెల్యేలు

**భీమవరం-నవభూమి** :మార్పు కోరుతూ ప్రజలు కూటమికి ఎలాంటి విజయాన్ని అందించారో అదే కోణంలో ప్రతీ నియోజకవర్గంలో సరికొత్త మార్పు.. మార్పు చూపించడానికి ఎమ్మెల్యేలు చెమటోడుస్తున్నారు. ఏడాది పాలనలో నువ్వా నేనా అనే విధంగా అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధిలో పోటీ వాతావరణం నెలకొంది. పాలకొల్లు నియోజకవర్గంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తనదైన శైలిలో అభివృద్ధికి ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గంలో రోడ్లతోపాటు మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయడానికి సానుకూలత వ్యక్తమైంది. యలమంచిలి మండలంలో వానా కాలం వరద భయం. గోదావరి గట్లు పటిష్టత గడిచిన ఐదేళ్లలో నయాపైసా కూడా జగన్ సర్కార్ ఖర్చు పెట్టలేదు. కాని ఈ ఏడాది కాలంలోనే మంత్రి చొరవతో గోదావరి ఏటిగట్ల పటిష్టతకు నిధులు విడుదలై చకచకా పనులు సాగడానికి మార్గం సుగమం అయింది. పాలకొల్లు పట్టణాన్ని సరికొత్తగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ రూపొందించుకున్నారు. డిప్యూటీస్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు ఏడాది కాలంలోనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండిలో మార్పు చూపించారు. మిగతా ఎమ్మెల్యేలు అందుకోలేనంతగా చకచకా నిర్ణయాలు తీసుకున్నారు. కాల్వ గట్లపై ఆక్రమణలు తొలగించడమే కాకుండా అన్ని కాలువలు, మురుగు కాలువల ప్రక్షాళనకు నడుం బిగించారు. పోలీస్‌స్టేషన్ల భవనాల నిర్మాణం, వాహనాలు సమకూర్చడమే కాకుండా నియోజకవర్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నారు. రాజకీయాల్లో ఎంతవేగంగా వ్యవహరిస్తారో అభివృద్ధి, సంక్షేమంలో రఘు రామ అంతకంటే వేగంగా వ్యవహరించారన్న భావన ప్రజల్లో ఉంది.



## అధికారులకు ఆధాయ వనరుగా ఆర్అండ్‌బి రోడ్డు

### ఆదివాసీ జెఏసి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా



**మారేడుమిల్లి -నవభూమి:** ఆర్ అండ్ బి రోడ్డుపై అక్రమనిర్మాణాల తొలగింపు అల్లూరి జిల్లాలో కొన్ని చోట్ల అధికారులకు ఆధాయ వనరుగా మారిందని,అడుగుకు ఒక రేటు చొప్పున అక్రమ నిర్మాణదారుల దగ్గర నుండి భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని,ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొయ్యూరు మండల డిప్యూటీ తహశీల్దార్ జెడ్పీ గెస్ట్ హౌస్ లో కొయ్యూరు వర్తక సంఘంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతూ,రోడ్డుకు ఇరువైపులా 50,50 అడుగులు అక్రమ నిర్మాణాలను తొలిగించాలి, కానీ సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ లతో పాటు కోర్టులను కూడా మేనేజ్ చేస్తానని,50కి బదులు15 అడుగుల వరకే అక్రమ నిర్మాణాలను తొలిగిస్తానని,అందుకు అడుగుకు ఒక రేట్ ఫిక్స్ చేసినట్లు తెలిసింది.ఒకవైపు కోర్టు ఆదేశాలతో రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలలో అక్రమ నిర్మాణాలను తొలిగిస్తుంటే,చింతూరు డివిజన్ లో కూడా పూర్తి స్థాయిలో 15 మీటర్లు కచ్చితంగా తొలగించాల్సిందే అని అయన డిమాండ్ చేసారు.కొన్ని మండలాలలో పూర్తిగా మరికొన్ని మండలాల్లో నామమాత్రంగా అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారని. కొయ్యూరు మండలంలో మాత్రం అధికారులు చేతివాటం మొదలైందని చెప్పడానికి అక్కడి ఆర్ అండ్ బి రోడ్డు అక్రమ నిర్మాణదారులతో మండల డిప్యూటీ తహశీల్దార్,ఇతర అధికారులు గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం,రాత్రుల్లు ఇళ్లలో సమావేశం కావడం,ఆ సమావేశాలు జిల్లా కలెక్టర్ ఆదేశాలతోనే జరుగుతున్నట్లు ప్రచారం చేయడం ఎంతవరకు నిజమో కొయ్యూరు డిప్యూటీ తహశీల్దార్ ఇన్ ఛార్జ తహశీల్దార్ హోదాలో ఇలాంటి సమావేశాలు పెట్టడం ఎంతో నామోషీ.దీనిపైనా జిల్లా అధికారులు పూర్తి విచారణ జరిపి భాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

## ఆరోగ్యంకోసం యోగాను అలవరచుకోవాలి

### డియంహెచ్ఓ డా ఈబి దేవి





**అనంతపురం జూన్12 నవభూమి :** అనంతపురం 14 వ బెటాలియన్ ప్రాంగణం జంతులూరులో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్ , డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి , అడిషనల్ కమెండెంట్ కేశవరెడ్డి ,డి యస్ పి లు ,ప్రసాదరెడ్డి , వెంకటశివారెడ్డి ,మహబూబ్ బాషా ,ఇన్స్పెక్టర్ నాగేంద్ర బెటాలియన్ వైద్య అధికారి డా ఆదిశేషు ,ఆయూష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ , యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , పతంజలి రవికుమార్ ,గోవిందరెడ్డి,శర్మ మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతు అందరూ యోగాంధ్ర కార్యక్రమము లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని ,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి 14 వ బెటాలియన్ కమాండెంటు ప్రభుకుమార్ ,కు ధన్యవాదాలు తెలిపారు.

## నిత్యం ప్రజల్లో ఉండే ఏకైక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

### నెల్లూరు ఎంపీవేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 12, (నవభూమి)** :కూటమి ప్రభు త్వం ఏడాది పాలనపై విజయోత్సవ వేడుకలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,విశిష్ఠ అతిథిగా కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని.. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలతో కలిసి కేక్ కట్ చేసి.. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరకాలంలో రాష్ట్రమంతటా కూడా గుంతలు లేని రోడ్లుగా అభివృద్ధి చేశామన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఇద్దరు కలసి ఏ కార్యక్రమం చేసినా చాలా అద్భుతంగా చేస్తారని,వాళ్ళ దగ్గర మనం నేర్చుకోవాలన్నారు.రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రమంతకూడా అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయన్నారు.అద్భుత రాజధాని అమరావతి నిర్మాణం,రాష్ట్ర దశ,దిశా మార్చే పోలవరం ఊపందుకున్నాయని,మన బిడ్డల భవిష్యత్తుకోసం పారిశ్రామిక పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు,కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, అనుబంధసంఘ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు పరిరక్షణ అందరి బాధ్యత

◆ ఘనంగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం





**ఆత్మకూరు నవభూమి జూన్ 12** :నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి ఒక్కరు బాలలను పనికి పంప కుండా వారి హక్కుల పరిరక్షణకు అందరు కృషి చేయాలని ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు.జూన్ 12 బాలల హక్కులు పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏఎస్ పేట మండల తహసిల్దారు కే అనిల్ కుమార్, ఎంపీడీవో పి ప్రసన్నకుమారి, ఎంఈఓ 2 సాయి ప్రసాద్ చేతుల మీదుగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. తాసిల్దార్ కే అనిల్ కుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ఏటా జూన్ 12 జరుపుకుంటారని బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ చట్ట విరుద్ధమైన చర్య అని 14 సంవత్సరముల లోపు పిల్లలను బడికి మాత్రమే పంపించాలని పనులలో చేర్చుకోవడం నేరమని అన్నారు. ఎంపీడీవో పి ప్రసన్నకుమారి మాట్లాడుతూ బాల కార్మికులను వీధి బాలలను చూసినప్పుడు 1098 కానీ డయల్ 100 కి కానీ తెలియజేయాలన్నారు. హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూట గడవక జీవనోపాధి కోసం కష్టపడి పనిచేసే వారిని కార్మికులు అంటారని అదే విధంగా బాల్యంలోనే పనులు చేసి డబ్బు సంపాదించుకొని జీవించే వారిని బాల కార్మికులు అంటారని తెలిపారు . ఎంఈఓ 2 సాయి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అలాగే పిల్లల తల్లిదండ్రు లు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వాలు చేస్తున్నాయని అన్నారు. ఆయన మాట్లాడుతూ అనేక చట్టాలు ఉన్నాయని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి రుక్మిణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, చట్టాలు తీసుకువచ్చాయని అన్నారు. అందులో భాగంగా భారత రాజ్యాంగం కొన్ని ప్రాథమిక హక్కులు నిర్వహించారని అన్నారు. అవి సమానత్వ హక్కు ,స్వేచ్ఛ హక్కు, దోపిడీకి వ్యతిరేకంగా హక్కు, మత స్వేచ్ఛ హక్కు, సాంస్కృతిక హక్కు ,విద్యా హక్కు లాంటి ప్రాథమిక హక్కులు ఉన్నాయని తెలిపారు. ఎంపీడీవో ఆఫీస్ ఏవో సిహెచ్ రేణుక మాట్లాడుతూ బాలికలకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయని అన్నారు. అవి ఆడ భ్రూణ హత్యకు వ్యతిరేకంగా పోరాడే హక్కు విద్య హక్కు సురక్షితమైన వాతావరణంలో పెరిగే హక్కు కుటుంబ సభ్యుల దుర్వినియోగంపై పోరాడే హక్కు శ్రీ ధాన్ హక్కు ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడే హక్కు లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాడే హక్కు లాంటి అనేక హక్కులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ,తహసిల్దార్ కే అనిల్ కుమార్, ఎంపీడీవో పి ప్రసన్నకుమారి, ఏవో సిహెచ్ రేణుక ,ఎంఈఓ 2 సాయి ప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ రుక్మిణి, దొరబాబు ,ఉపాధ్యాయులు పిల్లలు , వీఆర్వోలు రమణయ్య ,కృష్ణయ్య, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వనాథ్ లు పాల్గొన్నారు.

## ఉపాధి ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం

◆ ఉమ్మడి విశాఖ జిల్లాలో 410 కోట్లు బకాయిలు ◆ మార్చి 20 నుండి ఒక్కరూపాయి కూడా చెల్లించని ప్రభుత్వం





**మాడుగుల జూన్ 13 నవభూమి** :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి కేంద్రం ప్రభుత్వ ఉసురు తీస్తూ చట్టానికి తూట్లు పొడుస్తోందని,ఇప్పటి వరకు 13 వారాలు నుండి బిల్లులు చెల్లించకుడా కూలిలు పొట్ట కోడుతుందని అన్నారు.మార్చి 20 నుండి శ్రామికులకు ఒక్క రూపాయి కూడా చెల్లించ కుండా నిసిగ్గుగా వ్యవహరిస్తుందని తెలిపారు ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితి చట్టం వచ్చిన తరువాత ఎప్పుడు లెదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు గురువారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు,అనంతరం మాట్లాడారు, ఇప్పటి వరకు రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈపథకం నిర్వహణ పూర్తిగా కేంద్రం చేతికి వెళ్లనుందని.ఇకపై పనుల కల్పన,అంచనాల ప్రక్రియను కేంద్రమే పర్యవేక్షించ నుందని.గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు 100 రోజుల ఉపాధికి గ్యారెంటీ కల్పించాలని, ఉన్న ఊళ్లోనే పనులు కల్పించాలనే డిమాండ్లు తో దేశవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు వామపక్ష ప్రజా సంఘాలు ఒత్తిడితో యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు దీనిపై 2005 లో చట్టం రూపొందించింది. ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా పనులు కల్పించేలా చేసిందని అన్నారు ఏపీఓ, ఎంపీడీఓలకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించి పనుల కల్పన నుంచి, బిల్లుల చెల్లింపుల వరకూ అన్నీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యం లోనే నడిచేలా చర్యలు తీసుకుందని తెలిపారు ఏదైనా గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలంటే ఆయా గ్రామ పంచాయతీలు సామూహికంగా ఒక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించే వెసులు బాటు కల్పించారని తెలిపారు.దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్ అంటారని తెలిపారు దీనిని గ్రామ కార్యదర్శి నిర్వహించాలి. ఉపాధి హామీ చట్టం-2005 ప్రకారం గుర్తించిన పనులను గ్రామ పంచాయతీ,మండల,జిల్లా పరిషత్ తీర్మానాల అనంతరం మంజూరు చేయాలి.ఇప్పటి వరకూ ఇదే ప్రక్రియ కొన సాగుతోందని తెలిపారు.ఇప్పుడు కేంద్రం ప్రభుత్వం కొత్తగా తీసు కొచ్చిన యాప్ తో ఇవన్నీ కనుమరుగు కానున్నాయని తెలిపారు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా కేంద్రం తన ఆధీనంలోకి తీసుకునేందుకు యుక్త ధార పేరిట సరికొత్త మొబైల్ యాప్ తీసుకోస్తుందనీ అన్నారు.దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను తన అజ మాయిషీలో,నిర్వహించేందుకు కేంద్రం సర్వం సిద్ధం చేసిందని తెలిపారు ఏ రాష్ట్రంలో ఎలాంటి పనులు జరుగుతున్నాయి ఏ ప్రాంతంలో ఎపని ఎప్పుడు పెట్టాలి.అంచనాలు ఎలా వేయాలి.బిల్లులు చెల్లింపులు ఎలా జరగాలనే అంశాలన్నింటినీ ఈయాప్ ద్వారా ఢిల్లీలో కూర్చునే కేంద్ర ప్రభుత్వ అధికారులు నిర్ణయించే అవకాశం కలుగు తుందని తెలిపారు.ఆర్థిక సంవత్సరం మొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుందని అన్నారు. కూలీలు చేయాల్సిన పనులన్నీ కేంద్రమే గుర్తించి పనులు చేపట్టిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లిస్తుందని అన్నారు యుక్తధార మొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు తోలి దశలో జిల్లా వ్యాప్తంగా మండలానికో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నారని తెలిపారు అనంతరం రెండో దశలో జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ దీనిని అమల్లోకి తెస్తుందని అన్నారు ఇప్పటికే రాష్ట్రంలో మోడల్ గ్రామాలగా ఎంచుకోని పనులు చేయిస్తుందని తెలిపారు, ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పథకం ద్వారా కేటా ఇచ్చే మేటిరియల్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుండదని అన్నారు.ఈపథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరి పర్య వేక్షణలో విధులు నిర్వహించాలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తు తున్నాయని తెలిపారు అయితే, అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం గొప్పలు చెప్పుకుంటుందని తెలిపారు అవినీతి నిర్మూలించాలంటే దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలి, తప్ప కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడ మేమిటని ప్రశ్నించారు. దీని వలన పనుల కల్పన పూర్తిగా తగ్గి పోతాయని తెలిపారు. ఈయాప్ వలన ఉపాధి హామీ పథకం పై రాష్ట్రాలు తమ హక్కులను పూర్తిగా కోల్పోవడం జరుగు తుందని అగ్రహారం వ్యక్తం చేసారు,ఇప్పటికే దేశవ్యాప్తంగా బిల్లులు చెల్లింపులు చేయక పోవడం నిదులు కోరత విదించడం వంటి చర్యలకు పూనుకుంటుందని తెలిపారు ఇప్పుడు కోత్త మెలుకవలు పెట్టి ఉపాధి ఉసురు తీయాలని చూస్తుందని తెలిపారు యోగా పేరుతో ప్రజలు సమస్యలు పక్కదారికి మళ్ళించి కూలీలు భకాయిలు చెల్లింపులో నిసిగ్గుగా వ్యహరిస్తుందని తెలిపారు శ్రామికులకు సమాదానం చేప్పలేక ఉన్నతాధికారులు తలలు పట్టుకుంటున్నారని తెలిపారు, వెంటనే 13 వారాలుగా చెల్లించని భకాయిలు వెంటనే చెల్లించాలి దీనిపై కూలీలను ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున అందోళన చేయాలని శ్రామికులకు వెంకన్న పిలుపు నిచ్చారు.

## సువర్ణ వంతమైన పాలన కూటమితోనే సాధ్యం

**బాపట్ల-నవభూమి** :సువర్ణ వంతమైన పాలన కూటమి తోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం పాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రజా పాలనలో 365 రోజులు గడిచాయని నిజాయితీ, నిబద్ధత, పారదర్శక పాలన అందించడమే ఓటమి ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి జనసేన బిజెపి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిజెపి సహకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సుభిక్షమైన పరిపాలన అందిస్తున్నారని కూటమి నాయకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క నిర్ణయం ప్రజల హితమే లక్ష్యంగా సేవా దృక్పథంతో అభివృద్ధి పదంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. విలువలకు కట్టుబడి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే పరిపాలనను సాగిస్తూ ముందుకు వెళతామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మొదటి ఏడాది దిగ్విజయంగాపూర్తి చేసుకున్నామని రాష్ట్రని సూపరిపాలన అందిస్తూ సమర్థవంతమైన నాయకులు ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళుతున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గడచినా ఐదు సంవత్సరాలు లో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి కి నోచుకోలేదన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు.బాపట్ల నియోజకవర్గం నుంచి సీఎం సహాయ నిధి కింద 254 మందికి రూ.2 కోట్ల 45 లక్షల 150 రూపాయిలు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు.మత్స్యకారులు ఒకో కుటుంబానికి రూ.20 వేల రూపాయలు చెప్పున్న రూ.2 కోట్ల 25 లక్షలు బాపట్ల నియోజకవర్గం లోని మత్స్యకారులకు అందిచామన్నారు.బాపట్ల మండలం లోని వెదుళ్ళపల్లి బాధిరుల పాఠశాలలో రూ.16 లక్షల రూపాయలు తో స్కూల్ ను రిమోడల్ చేశామన్నారు.బాపట్ల నియోజకవర్గంలో వర్షాలు కారణంగా పంట నష్టం జరిగితే వెంటనే రూ.4 కోట్ల 35 లక్షలు రూపాయిలు రైతులకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వనికి దక్కుతుందన్నారు.బాపట్ల మండలం లోని సూర్యాలంక టూరిజం అభివృద్ధి కొరకు రూ.97.52లక్షలు రూపాయలు కేటాయించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని త్వరలోనే టెండర్ ల ప్రక్రియ పనులు పూర్తి చేసి టూరిజం పనులు ప్రారంభిస్తామని అన్నారు.బాపట్ల లో ప్రభుత్వం వైద్యశాలలో ఉన్న 100 పడకలు ను 300 వందల పడకల ఆసుపత్రి గా రూపొందిస్తామన్నారు. రూ. 15999 మేట్రిక్ టన్నుల ధన్యాయం కొని రైతుల ఖాతాలలో 24 గంటలలో జమ చేశామని అన్నారు.ల్యాండ్ టైటిల్ యాక్ట్ తివేసిన ఘనత కూటమికి దక్కుతుందన్నారు. మెడికల్ కాలేజీ ను పి 4 విధానం లో అధికారులు అందరితో సంప్రదింపులు చేసి ముందుకు వెళ్ళమని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో మాట్లాడినాని ఆయన మెడికల్ కాలేజీ పై సానుకూలంగా స్పందించి బాపట్ల మెడికల్ కాలేజీ రెండవ పేజ్ లో మొదలు పెడమని హామీఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నామన శివన్నారాయణ, బీజేపీ నాయకులు బంగారు బాబు, యార్లగడ్డ లక్ష్మి నారాయణ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సుస్థిర పాలన సాధ్యం అర్బన్ టీడీపీ నాయకులు

### ఏడాదిలోపే విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు పడ్డాయి




**అనంతపురం జూన్ 12 నవభూమి** :కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగరాభివృద్ధి అంటే ఏంటో ఏడాదిలోపు ఎమ్మెల్యే దగ్గుపాటి చూపించారన్నారు. పనికిమాలిన నాయకుడి ఐదేళ్ల పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. సమర్థవంతుడు సీఎంగా ఉంటే పాలన ఎలా ఉంటుందో ఏడాదిలో చూశారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని పింఛన్ల పెంపు, డీఎస్సీ పోస్టులు, అమ్మకి వందనం అమలు చేస్తున్నారని నాయకులు అన్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నారని.. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సుస్థిర పాలన సాధ్యమన్నారు. బుద్ధిలేని నాయకులు అమరావతి మహిళల గురించి హీనంగా మాట్లాడారని ఇలాంటి హీనులు మళ్లీ రాకూడదని ప్రజలంటున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్న విజ్ఞప్తి




**పర్చూరు, జూన్ 12 (నవభూమి)** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1.43 గంటల సమయంలో 825 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న విమానం అనుకోని సాంకేతిక లోపం వల్ల కుప్పకూలిందని సమాచారం. ఈ దుర్ఘటనలో 242 మందిలో 133 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని ఎమ్మెల్యే అన్నారు.బాధిత కుటుంబాలపై తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించిన ఏలూరి, క్షతగాత్రులకు అత్యవసరంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. విమాన ప్రమాదంలో గాయపడినవారికి ఆత్మస్థైర్యం చేకూరాలని ఆకాంక్షించిన ఆయన, సహాయక చర్యలు వేగంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ప్రమాదంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టి బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## రైతులపై డ్రామాలాడుతున్న వైసీపీ, టీడీపీ :

### రైతు దగా కోరు పార్టీలను తరిమికొట్టండి


### సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**పొదిలి, జూన్ 12 (నవభూమి)** రైతు సమస్యలను అడ్డం పెట్టుకొని వైసీపీ, టీడీపీ నాటకాలు ఆడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేకపోయిన పార్టీలు ఇప్పుడు అర్థంలేని బల ప్రదర్శనలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నాయని విమర్శించారు.వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్వహించిన రైతు బహిరంగ సభ ప్రజలకు డ్రామాగా మిగిలిందని, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ రైతుల సమస్యలు అధికార ప్రభుత్వానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత నిర్వర్తించలేదని అన్నారు. టీడీపీ వైపు నుంచి కూడా మద్దతు రాకపోవడాన్ని విమర్శించారు.రైతులకు మేలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, 87 వేల కోట్ల రుణమాఫీ, రెండు కోట్ల ఎకరాలకు సాగునీరు, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా కాంగ్రెస్ రైతులకు నమ్మకంగా నిలిచిందని సైదా గుర్తు చేశారు. రైతులు మోసపోకుండా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## పర్చూరులో రూ.4.87 కోట్లతో నిర్మితమైన సీసీ రోడ్లకు శిలాఫలకం ప్రారంభం

**పర్చూరు, జూన్ 12 (నవభూమి)** పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో పర్చూరు గ్రామంలో రూ.4 కోట్లు 87 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తిచేసుకున్న సీసీ రోడ్లకు శిలాఫలకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, మండల పరిషత్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.పర్చూరు ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని స్థానికులు తెలిపారు.



నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
శుక్రవారం
13,జూన్,2025



# సమన్వయంతో సమస్యల పరిష్కారం

**ముదినేపల్లి-నవభూమి ::**ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సానుకూలంగా స్పందిస్తేనే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు పరిష్కార మవుతాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ అన్నారు. ముదినేపల్లి 'వి' కన్వెన్షన్ హాలులో బుధవారం నిర్వహించిన కైకలూరు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీ మాట్లాడుతూ.. 'సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి చర్యలు తీసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రజా సమస్యలను తీర్చడం నాయకులు, అధికారులు తమ బాధ్యతగా భావించాలి. కొల్లేరు ప్రజల జీవనోపాధి మెరుగుపర్చడం, డిఫామ్, జిరాయితీ భూముల పంపిణీపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. రాబోయే రోజుల్లో అన్ని మండలాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలను నిర్వహి స్తాం' అని తెలిపారు. ప్రజల నుంచి 125 వినతులు రాగా వాటిని పరిశీలించి అయా శాఖల అధికారులతో సమీక్షించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మెంటే పార్థసార?థి, చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, కొత్తా నాగేంద్ర కుమార్, పెన్మెత్స త్రినాథరాజు, కోటప్రోలు కృష్ణారావు, అధికారులు పాల్గొన్నారు.

## పమిడిపాడులో 15న ఉచిత మెగా వైద్య శిబిరం



**పమిడిపాడు, జూన్ 12 (నవభూమి)** పమిడిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో జూన్ 15వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మార్కెటింగ్ పీఆర్వో సురేంద్రబాబు తెలిపారు. వెంకటరమణ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డా. సీతారామయ్య, డా. చంద్రశేఖర్ సుబ్రహ్మణ్యేశ్వరి తదితరులు పాల్గొని దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సేవలు అందించనున్నారు. శిబిరంలో వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు సురేంద్రబాబు అన్నారు. మండల పరిధిలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వేడుకలు



**మాడుగుల జూన్ 13 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక దేవి ఆడిటోరియం లో గురువారం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వేడుకలు కూటమి నాయకుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు కూటమి నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయాల గురించి మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేధావుల సదస్సులో ఆపరేషన్ సింధూర్ విశిష్టతను తెలిపిన తాండ్ర సాంబశివరావు




**బాపట్ల -నవభూమి :** ?మేధావుల సదస్సులో ఆపరేషన్ సింధూర్ యొక్క విశిష్టతను రక్షణ రంగంలో భారతదేశ గొప్పతనాన్ని గురించి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. బాపట్ల పట్టణం లోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం లో భారతదేశ అభివృద్ధి ఆపరేషన్ సింధూర్ పై ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి సమక్షంలో జరిగిన మేధావుల సదస్సులో పాల్గొని ఆపరేషన్ సింధూర్ యొక్క విశిష్టతను భారతదేశ రక్షణ రంగం యొక్క గొప్పతనాన్ని గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజి సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గం లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకార చర్య గా ఇద్దరు మహిళా సైనికాధికారుల చేత చావుదెబ్బ కొట్టిన ఘనత భారత దేశ రక్షణ వ్యవస్థది కొనియాడారు. జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 నీ తొలగించటం సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. భారతదేశ రక్షణ రంగానికి అవసరం అయినటువంటి ఆయుధాలను స్వయంగా తయారు చేసుకునే స్థాయికి భారతదేశాన్ని మేక్ ఇన్ ఇండియా అనే నినాదం ద్వారా తీసుకెళ్ళిన ప్రధాని మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. కరోనా సమయంలో పౌరుల ఆరోగ్య రక్షణ, స్వచ్ఛ భారత్ పేదలకు ఉచిత గ్యాస్ లాంటి అనేక మంచి కార్యక్రమాలు మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించటం కూడా అభినందనీయన్నారు. సభకు అధ్యక్షత వహించిన బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు బంగారు బాబు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి లతో సహా ప్రముఖులు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర తో పాటు పలువురు ప్రముఖులను దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాబు నాగేంద్ర, లక్ష్మీనారాయణ, కృష్ణా రెడ్డి, మహిళా నాయకులు, బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, కృష్ణా రావు, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీతా సారధి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, మునిపల్లె శ్రీనివాసరావు, రుక్మధర రావు, పసుపులేటే ప్రసాద్, వెంకట కృష్ణా రెడ్డి, డి వెంకటేశ్వర్లు మొదలగు మాజీ సైనికులు పలువురు మేధావులు పాల్గొన్నారు

## గుజరాత్ విమాన ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

### విమాన ఘటన అత్యంత బాధాకరం

### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సానుభూతి



**అనంతపురం జూన్ 12 నవ భూమి :**గుజరాత్ రాష్ట్రం విమాన ప్రమాద ఘటనపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి లండన్ కు బయలుదేరిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే ఒక్కసారిగా కూలిపోవడం, ఆ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ గారితో పాటు 242మంది ప్రయాణీకులు, 10మంది క్రూ సిబ్బంది, ఇద్దరు పైలెట్లు, ఉన్నారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, మృతులకు సంతాపాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

### అక్రమంగా తొలగించిన కార్మికులను

# వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**బాపట్ల -నవభూమి :**విశాఖ ఉక్కు పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోనికి తీసుకోవాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కేంద్రంలోని చీలురోడ్ సెంటర్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రమేష్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి కతన్నీరు సింగరకొండ ,ఎఐటియుసి జిల్లాసమితి ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 55 సంవత్సరాలు క్రితం ఆంధ్ర రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో రాష్ట్రంలో అనేక ఉద్యమాలు,అరెస్టులు, పోరాటాలు చేశారని ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం జరిగిన పోరాటంలో రెండువందల మంది అమరులయ్యారన్నారు. దశాబ్దం కాలం పాటు సంఘటిత శక్తితో కార్మిక లోకం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి చేసి కార్మిక వ్యతిరేక కార్పోరేట్స్ అనుకూల నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించి రాష్ట్రంలోని ఇనుప గనులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని పేర్కొన్నారు. నాడు పోరాడి సాధించుకున్న ఉక్కు పరిశ్రమను ప్రభుత్వం ప్రవేటు వ్యక్తులకు అప్పగించడానికి సిద్ధమైందని కర్మాగారంలోనే కార్మికులు అందరూ 1600 రోజులకు పైబడి ఉద్యమాలు చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో సుమారు లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని కార్మికుల సమస్యలను పరిష్కరించమని అడిగినందున అక్రమంగా గత నెలలో 2500 మంది కార్మికులను విధుల నుంచి తొలగించారన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు ధర్నాలు చేస్తున్నామన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న కార్మికులు నాయకులపై కక్ష సాధింపు చర్యలను విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల,బాపట్ల ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శిలు బాసి పైడయ్య, మామిడి బత్తుల అశోక్ జిల్లాలోని చీరాల ,బాపట్ల, రేపల్లె సివిల్ సప్లైస్ ముఠా కార్మికులు,మేస్త్రీలు కార్మిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడాది సుపరిపాలనపై సంబరాలు





**అమలాపురం జూన్ 12 (నవభూమి ప్రతినిధి ):**రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా "సుపరిపాలన దినోత్సవం" వేడుకలు .గురువారం . అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్ర అమలాపురం లో టీడీపీ కార్యాలయంలో. మరియు గడియార స్తంభం సెంటర్లో ఘనంగా నిర్వహించారు. అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద్ రావు ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో జిల్లా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు. . చెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు చొల్లంగి సాయిబాబు ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షుడు నానాజీ మాజీ ఎంపీపీ బుర్ర వెంకటేశ్వరరావు టిడిపి మాజీ అధ్యక్షులు మల్లుల పో ల్లయ్య లు వీరి ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు తొలుత అమలాపురం గడియార స్తంభం సెంటర్లో మొదట స్వర్గీయ నందమూరి తారక రాముని విగ్రహం వద్ద నేతలు నివాళులు అర్పించి అనంతరం . సుపరిపాలన ఏడాది కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. మహిళా నారీమణులు లు కేకును కట్ చేసి ఆనందోత్సవాల నడుమ. ఎమ్మెల్యే ఆనందరావుకు తినిపించారు. అనంతరం సందర్భంగా . ఎమ్మెల్యే అయితబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా, సుపరిపాలన , పారదర్శక పాలన, కక్ష సాధింపులు లేని పాలన, ప్రజాప్రభుత్వంగా ప్రజలనుండి మన్ననలను పొందిందని అన్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వ కార్యక్రమాలపై 80% ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం చేసుకొంటూ పాలనను కొనసాగిస్తున్నదని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని స్థాయిలో మంచి కార్యక్రమాలు చేసిన ఘనత తమదేనన్నారు. కేంద్రం సహకారంతో రూ.26 వేల కోట్లతో అమరావతి పునర్నిర్మాణ పనులు. ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు.
రూ.12,500 కోట్లతో పోలవరం పనులు తిరిగి ప్రారంభించి, రూ.12 వేల కోట్ల ప్యాకేజితో విశాఖ ఉక్కు పరిశ్రమ పునరుజ్జీవ పనులు చేపట్టి,విశాఖ రైల్వే జోన్ కార్యాలయ పనులకు ప్రభుత్వం, శ్రీకారం చుట్టిందని20వేల కిలోమీటర్ల రోడ్లలో గుంతలు పూడ్చి, రాష్ట్రానికి రూ.9.60 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించిన ఏకైక ప్రభుత్వం కూటమిదే అన్నారు. పెన్షన్లు కూడా రూ.3 వేల నుండి 4వేలుకు పెంచి రూ.34వేల కోట్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు. అన్న కాంటీన్లను తిరిగి ప్రారంభించమన్నారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి పరీక్షలు ప్రారంభించింది కూడా తామే అన్నారు. మహిళలకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు పంపిణీ ప్రారంభించి, 67 లక్షలకు పైగా విద్యార్థులకు తల్లికి వందనంకు రూ.8470 కోట్లు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది విజయాలను వివరించారు. ప్రజా సంక్షేమం కోసం.పనిచేసే ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ,జగన్ రెడ్డి, ఆయన వర్గం పనికట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాకిరెడ్డి పూర్ణిమ. అల్లా స్వామి. వేగిరాజు వెంకటరాజు. శివరావు. మీనా కుమారి .బోనం సత్తిబాబు. రాజులపూడి భీముడు. నల్లా చిట్టి. పిచ్చుక శ్యామ్ .నడింపల్లి ఉదయ బాబు. బండారు వెంకన్న బాబు. గుమ్ముళ్ల చిన్న. మాధవి . శ్రీను యనమదల సత్యవతి. పశ్చిమాల ఏడుకొండలు. దేవరపల్లి శాంతి. కుమార్ . పేయ్యల దుర్గారావు. మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరుగు పందెంలో చింతలగేని నరసింహులు దే హవా...







**కోసిగి జూన్ 12(నవభూమి):**ఏరువాక పౌర్ణమి సంబరాల్లో భాగంగా మండల కేంద్రమైన కోసిగిలోని బాపులదొడ్డి నుంచి కడపాలెం వరకు నిర్వహించిన పరుగుపందెంలో కోసిగిలోని 4 వార్డు చింతల గెని ఏరియాకు చెందిన చింతలగేని నాగేంద్ర కుమారుడు చింతలగేని నరసింహులు నే విజేతగా నిలిచాడు. ప్రతి సంవత్సరం ఏరువాక సంబరాల్లో భాగంగా పండుగ రోజు మరుసటి రోజు సాయంకాలం సమయంలో పరుగు పందెం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పోటీల్లో పాల్గొనే యువకులు వారం రోజుల ముందు నుంచే ప్రాక్టీస్ మొదలెడతారు. 6 కిలోమీటర్ల మేర పాతను నిర్ణయిస్తారు..ఇలా పండుగ రోజు సాయంకాలం మరుసటిరోజు సాయంకాలం పరుగుపందెం నిర్వహిస్తారు.గెలుపొందిన విజేతలను ఊరేగిస్తారు. పరుగు వీరులను చూడడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారు. ఈ కార్యక్రమం లో ఎటువంటి అవంచానియా శాంఘటనలు జరగకుండా ఎస్ ఐ హనుమంత రెడ్డి ప్రతేక చొరవ తీసుకున్నారు...

## భారీగా ప్లాస్టిక్ సామాగ్రి స్వాధీనం చేసుకున్న మున్సిపల్ అధికారులు




**బాపట్ల -నవభూమి :**బాపట్ల పురపాలక సంఘ పరిధిలో గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాలతో భారీ ఎత్తున ప్లాస్టిక్ ను పారిశుధ్య విభాగ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో కోటా వారి వీధిలో గల గోడౌన్ నందు భారీగా నిల్వ ఉంచిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. జి ఓ . ఎం ఎస్ . నెంబర్. 80,తేదీ. 29-11-2022 ను అనుసరించి దుకాణ దారుని ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడమే కాక వారిపై ప్రాసిక్యూషన్ కేసులు ఫైల్ చేయబడినని తెలియజేయడమైనది.ప్రజలు కూడాను ప్లాస్టిక్ స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు .సయ్యద్ నజీర్ , . సి.హెచ్.కరుణ , పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎస్ఐలో పంచ'పాదిరి'ల కథలు .. రక్తపుమరకలు

### సీఎస్ఐలో ఆ ఐదుగురుఅలజడులకు కారకులు

**ఆదోని,జూన్12(నవభూమి ప్రతినిధి):** పంచతంత్ర కథల మూలం భారతదేశం. ఎవ్వరికీ అనుమానం అక్కర్లేదు. ఇది అందరికీ తెలిసిందే. ఇవి సుమారు 2000 ఏళ్ల కిందట సంస్కృత భాషలో రచించబడ్డాయి. పంచతంత్ర కథలను రాశాడు విష్ణుశర్మ అనే పండితుడు. ఈ కథల ప్రధాన ఉద్దేశ్యం %-% చిన్న పిల్లలకు నీతి, విజ్ఞానం, జీవన పాఠాలు కథల ద్వారా బోధించడం. పంచతంత్ర కథల మూల లక్ష్యం ఏమిటీ? విష్ణుశర్మను ఒక రాజు ఆయన కుమారులకు రాజధర్మం, చతురత, జీవనజ్ఞానం నేర్పించేందుకు పిలిపించారని చరిత్ర చెబుతోంది. అప్పుడు విష్ణుశర్మ ఈ పంచతంత్రం అనే కథా సమాహారాన్ని రాశాడు. అసలు పంచతంత్రం అంటే ఏంటీ? పంచ అంటే ఐదు. తంత్ర అంటే విధానాలు లేదా భాగాలు. అంటే ఇది ఐదు భాగాలుగా ఉన్న నైతిక కథల గురించి వాటిలో ప్రతి కథ ఒక మానవ జీవన పాఠాన్ని నేర్పిస్తుంది. ఎక్కువగా జంతువుల ద్వారా ఈ నీతి కథలు చెప్పబడతాయి. ఐదు తంత్రాలు : 1. మిత్ర బేధం (మిత్రులను కోల్పోవడం), 2. మిత్రుల సంపాదన, 3. కాకోలూకీయం (దౌర్జన్యంతో ఎలా ఎదుర్కోవాలి), 4. లబ్ద ప్రణాశం (లాభాన్ని ఎలా పోగొట్టుకుంటారు), 5. అపరిక్షిత కారకం (పరిశీలించకుండా చేసే పనుల ఫలితం). ఈ కథల తర్వాత చాలా భాషల్లోకి అనువాదమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. ఇవి పిల్లలకు మాత్రమే కాక పెద్దలకూ జీవన పాఠాలు నేర్పే గొప్ప మూల్య వంతమైన కథలు. సరే మరి సీఎస్ఐలో పంచపాదిరీల కథలు ఏంటీ? రక్తపు మరకలు ఏంటీ? అసలు పంచతంత్ర కథలకు..సీఎస్ఐలో పంచపాదిరిల కథలకు లింకు ఏంటీ? విషయంలోకి వెళ్దాం. పంచ అంటే ఐదు. తంత్ర అంటే సూత్రం. లేదా విధానం. సీఎస్ఐలో పంచ అంటే ఐదుగురు వివాదస్పదమయిన గురువులు. వీరు లగువయిన విషయాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు కాబట్టి వీరిని గురువులు అనడం కన్నా లగువులు అనడం మేలు! కానీ వారు పెట్టుకున్న పేరు వారియర్స్! ఇంతకూ ఏమి జరిగింది? వీరు నిత్యం సీఎస్ఐ డయాసిస్ విషయాల మీద ఏదో ఒక గొడవ సృష్టించాలి. గొడవలు లేనిదే వీరికి నిద్ర పట్టదు. పడుకున్న వాడిని కూడా లేపుకుని గొడవలకు లాక్కెళుతుంటారు. సోషల్ మీడియాలో నిత్యం ఏడుస్తుంటారు. పంచతంత్ర కథల మాదిరిగా వీరి కథలు చెబుతూ పోతే ఒకటి కాదు రెండు కాదు బోలెడు. పంచతంత్ర కథలు చదివితే జీవన పాఠాలు. ఈ పంచ గురువుల కథలు చదివితే క్రయిం పాఠాలు. వీళ్లు ఎప్పుడూ అల్లర్లకు కారకులు. నిత్యం పోలీసు కేసులు.. పోలీసు స్టేషన్లు.. కోర్టులు..సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్టు పోస్టింగులు. కారణం ఏడుపు! ఎవరి మీద? సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ బిషప్ రయిట్ రెవ డా. పి. ఐజక్ వరప్రసాద్ తండ్రిగారి మీద! ఎందుకంత కసి.. కోపం ఆయన మీద? వీరి చెప్పినట్టు బిషప్ వినకపోవడం గనుక! గతంలో వీరి ఆడిరచినట్టు బిషప్‌లు ఆడేవారు. కాని ఇప్పటి బిషప్ ఒకరు చెబితే ఆడేవారు కాదు.. ఆడిస్తాడు.. ఎంతటి వాడయినా సరే అక్రమాలకు పాల్పడినా.. క్రమశిక్షణ తప్పినా పరిపాలనా విధంగా తోలు తీస్తాడు. ఇదే వారికి కడుప మంట. దాదాపు మూడు సంవత్సరాలుగా ఆ ఐదుగురు కలసి ఎన్ని రకాలుగా పోరాటాలు చేస్తున్నా బిషప్‌ను ఏమి చేసుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో నిత్యం ఏడుపు గొట్టం కథలు రాస్తుంటారు. ఈ నేపథ్యంలోనే మరో కథ రాసుకోవడానికి వారికి ఉన్నట్టు ఉండి రెండు రోజుల క్రితం వారి చెవిన ఓ వార్త పడిరది. బిషప్ బంగళాలో రక్తపు మరకలు అని!! అంతే సోషల్ మీడియాలో రెచ్చిపోయారు.ఆ కొంపలో ఏం జరుగుతోంది? దేవుని సేవా? మాఫీయా రాజకీయమా? స్మగ్లింగ్ వ్యాపారమా? రియల్ ఎస్టేట్ కలాపాలా? ఇంకెన్నాళ్లు ఈ దురాగతం? ఇంకెన్నాళ్లు ఈ మౌనం. రండి తరలిరండి డయాసిస్ కార్యాలయం ఎదుట ధర్నాకు తరలిరండి అంటూ గురువులందరికీ పిలుపు. మెట్టుతో కొడితే కాని దయ్యం దిగదు అంటూ దిగజారుడు రాతలు..కూతలు. సోషల్ మీడియాలో చదివిన వారికి ఏమి బోధపడలేదు. ఇంతకూ విషయం ఏమిటని నవభూమి రీజినల్ కోఆర్డినేటర్ మేసా డేవిడ్ అపరాధ పరిశోధనలోకి దిగాడు. మంగళవారం రోజున బిషప్ బంగ్లాలో డయాసిస్ సెక్రటరీ సి.సాల్మన్‌బాబు, ట్రెజరర్ మేరి కుమార్‌తో బిషప్ మాట మంతీ కొనసాగిస్తున్నారు. అదే సమయంలో బిషప్ కుమారుడు ప్రశాంత్ వారి మధ్యకు రావడం ఇన్నాళ్లుగా ఎడబాటుగా ఉన్న డయాసిస్ సెక్రటరి సీ. సాల్మన్‌బాబుతో కాస్త చనువుతో మాట్లాడుతుండటంతో బిషప్ తన కుమారుడిని మందలించడం జరిగింది. గురువుల ముందు తన తండ్రి మందలించడంతో అవమానంగా తలంచి తన తండ్రితో మాట్లాడుతూ ఎప్పుడూ పది మందిలో నన్ను తిడతావే అంటూ కాస్త ఉక్రోషంగా పక్కనే ఉన్న అద్దం మీద బలంగా గుద్దాడు. దీంతో అద్దం కాస్త పగిలి ప్రశాంత్ చేతికి గాయం కావడం జరిగింది. దీంతో ఖంగుతిన్న వారంతా ప్రశాంత్ చేతికి అయిన గాయాన్ని తుడుస్తున్నప్పుడు ఓ రెండు చుక్కల రక్తం డయాసిస్ సెక్రటరీకి అంటుకుంది. జరిగింది ఇదీ! ఐతే ఆ పంచ పాదిరిల చెవికి ఈ ఘటన చేరింది. అంతే చంకలు గుద్దుకున్నారు. "బిషప్ బంగళాలో రక్తపు మరకలు.. అటెంప్ట్ మర్డర్.. అందరూ రండి..ధర్నా చేద్దాం.. " అంటూ కథలు అల్లి సోషల్ మీడియాలో బూర ఊదారు. ఎంతగా ఊదారంటే స్పాట్‌లో వాళ్లు ఉండి చూసినట్టుగా ఊదారు. విష్ణుశర్మ రాసిన పంచతంత్ర కథలు మూల్యవంతమయిన కథలు! కానిఈ పంచపాదిరీలు రాసే కథలన్నీ క్రిమినల్ కథలు!! విష్ణుశర్మ రాసిన పంచతంత్ర కథలన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పంచపాదిరీలు రాసే క్రయిం కథలకు ఆదరణ ఎంత? అంటే ధర్నాకు రమ్మని పిలుపునిస్తే ఒక్కరంటే ఒక్కరూ రాకపోవడం గమనార్హం. ఇక్కడ అంతు చిక్కనిది ఏమిటంటే నిజంగా డయాసిస్ సెక్రటరీ మీద బిషప్ కుమారుడు అటెంప్ట్ మర్డర్ చేసి ఉంటే ఆయన పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడా? కందకు లేని దురద కత్తి పీటకు ఎందుకో? ఇంతకూ ఆ పంచపాదిరీలు ఎవరు? జాకబ్ ఫ్రాంక్, సీ.ఎం.డానియేల్, బి.ప్రభాకర్, బి.వి.మోహన్, పి.దేవసహాయం!! అందరూ పండితపామరులే!!! నోళ్లు తెరిస్తే బూతులే.. సోషల్ మీడియాలో గబ్బు మాటల మూటలే! అందితే జుట్టు.. అందకపోతే కాళ్లు!! అసలు ఇలాంటి గురువులను ఇంతవరకు బిషప్ ఉపేక్షించడమే ఆయన చేసిన పెద్ద పొరపాటు. ఇప్పటికయినా వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా? లేకుంటే తండ్రీ..వీరేమి చేయుచున్నారో వీరెగరు గనుక క్షమించుడి..అంటూ క్రీస్తు పలికిన మాటరీతిలో బిషప్ మౌనం వహిస్తారా? కాలమే సమాధానం చెప్పాలి.. అంతవరకువేచి చూడాలి!!

## సుపరిపాలనలో తొలి అడుగు



**అనంతపురం జూన్ 12 నవభూమి :**వైసిపి ప్రజావ్యతిరేక పాలనకు అంతం పలికి ప్రజలు ప్రజా పాలనకు పట్టం కట్టి నేటితో సంవత్సరం పూర్తి అయ్యిందని మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్ తెలిపారు. తెలుగుదేశం నాయకులు నందమూరి అభిమానుల సమక్షంలో గౌస్ మోద్దిన్ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచింది ఈ సంవత్సరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజలకు లబ్ధిదారులకు అందజేస్తూ ప్రజాసంక్షేమైనా ధ్యేయంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఇందులో భాగంగానే పెంచిన పెన్షన్ ను అందిస్తూ ఒకటో తారీఖునే అందరికీ అందేలా చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. ఈ రోజున తల్లికి వందనం పథకాన్ని కూడా తన్నుల ఖాతాలోకి జమ చేశారని గౌస్ మోద్దిన్ హర్షం వ్యక్తం చేశారు.
ఇలా సంవత్సరం కాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజా జనరంజక